
ఆనందలక్ష్మీ ఆర్ట్ మూవీస్ వారి
లక్ష్మీపూజ
రంగుల చిత్రం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కొమ్మినేని
నిర్మాత: పింజల ఆనందరావు

.... పాటలు ....

పాట 1

రచన : పీటూరి

పాడినవారు : ఎస్. జానకి

శ్రీలక్ష్మి । జయలక్ష్మి ।
సిరులను కురిపించే శ్రీలక్ష్మి ।
కరుణించ రావే మహాలక్ష్మి, మము – కరుణించ రావే మహాలక్ష్మి ।
పాలకడలిలో ప్రభవించినావు – మురిపాల మాధవుని వరియించినావు
శ్రీపతి హృదయాన కొలువై తివమ్మా
నాపతి పాదాల నను నిలుపవమ్మా । ॥సిరు॥
అన్ని జగాలకు మూలము నీవే ఆదిలక్ష్మివమ్మా ।
పాడిపంటలను ప్రసాదింపు నవధాన్యలక్ష్మివమ్మా ।
భీరులనైనా వీరులచేసే ధైర్యలక్ష్మివమ్మా ।
జగతికి జయమును కలిగించే గజలక్ష్మివి నీవమ్మా ।
వంశము నిలిపే పాపలనిడు సంతానలక్ష్మివమ్మా ।
కార్యములన్నీ సఫలము చేసే విజయలక్ష్మివమ్మా ।
జనులకు విద్యాబుద్ధులు నేర్పే విద్యాలక్ష్మివి నీవమ్మా ।
సర్వసౌభాగ్య సంపదలిచ్చే భాగ్యలక్ష్మివి నీవమ్మా ।

పాట 2

రచన : పీటూరి

పాడినవారు : పి. సుశీల

నాదమయమె జగము – అనురాగమయమె వయ్యారి హృదయము ॥నాద॥
మధువులు పొంగే మరుమల్లె పువ్వే – తుమ్మెదనే కోరదా । ఆ । ఆ ।
పరుగులుతీసే పరువాలవాగు సాగరునే చేరదా – నీ గమకాల ఊయెలలూగి
తెలుపలేని నిలుపరాని విరహమె – సరిగవిప్పి బుసలుకొట్టి ఆడదా ॥నాద॥
సరసాలు పలికే సన్నాయి నేనె – పెదవులు చుంబించనా । ఆ ఆ
నీ రాగములో స్వరమును నేనై మోహము పలికించనా
నీ నాదానికి ఊపిరి నేనై
వలపులోన విరులవాన కురియగ – హాయలుకులికి లయలు పలికి పాడనా ।
స : నీపై కలిగెను లాలస
రి : దిగివచ్చితి నిను కోరి

గ : నీ రాగాలాపన వినగా ।
మ : మది దోచెనురా స్వరమధురిమా ।
ప : పరువాలు పులకరింప ।
ద : దరిచేరి ఏలరాదా ।
నీ : నీ మగసిరిగని, నాసరి దొరవని – తమి దీర్చెదవని పిలిచితినీ
సా : సారస సుమశర – కేళీసంగమ–మదసామజస–మమధుహాసా ॥నాద॥

పాట 3

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : బి. వసంత

రాజా నీదానరా – వడివడి పరుగిడి నాఒడి చేరరా ॥రాజా॥
కనులందు నీరూపే తొణికింది రారా
ప్రతి మువ్వ నీపేరే పలికింది లేరా ॥కను॥
ఈ మదనదాహం । నీ పొందుకోసం ॥ఈ॥
మనసుతెలిసి మరులుకురిసి పోరా ॥రాజా॥
కలలోన నినుచూసి పులకించినాను– గంధర్వలోకాలు దిగివచ్చినాను ॥కల॥
ఏకాంతవేళ ఎదలోన జోల – కళలుచిలికి రుచులుతెలిపి పోరా ॥రాజా॥

పాట 4

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల

నిన్నే రమ్మంటిని – లేలే లెమ్మంటిని
నువ్వేదిమ్మన్నా నేనేమన్నా లేదంటినా
నీ కౌగిలిలో పడివుండాలన్నా కాదంటినా ॥నిన్నే॥

చినదాని ఒళ్ళు విరజాజి విల్లు – చేపట్టి చూడరా
మరుడైన యక్ష వరుడైన నిన్ను – మతిపోయి చూడగా
నా చురచురలాడే పరువం–నా చురచురలాడే పరువం నీసొమ్మంటిని॥నిన్నే॥

తొలిచూపులోనె మనసైన నిన్నే – వలచింది నాగినీ ।
పగలైన రేయి సెగలైన నిన్నే – తలచే వియోగినీ
నా కువకువలాడే అందం–నా కువకువలాడేఅందం ఏలుకొమ్మంటినీ॥నిన్నే॥

పాట 5   రచన : వేటూరి

పాడినవారు : పి. సుశీల, బెంగుళూరు లత

నాగిని : ఎహేయ్..............మురిపాలే చూపి – మోహాలే రేపి
ముద్దుల్లో ముంచి ముంచి – మోజు పెంచరా ॥మురి॥

దుర్రుచ్చి దుర్రుచ్చి డీడీకి నువ్వొచ్చి
మనసిచ్చి నసుగిచ్చి నాకచ్చి తీర్చాలిరా, రా। రా। రా। ॥మురి॥

మాధవ : పాలు కొనండి – నా పాట వినండి మీ
పాపలకీ పాలిచ్చి మురిపాలే తీర్చుకొండి ॥పాలు॥

రండీ కొనరండీ – రండీ కొనరండీ
గోమాతా మాలక్ష్మి కురిపించిన పాలూ
తనివితీరు ఒకసారి తాగితేనే చాలు ॥గోమాత॥

నే పాలనమ్ముతున్నది మా నాన్నకోపమే
ఒక మంచిపనికి చేయండి మీ సహాయమే ॥పాలు॥

నాగిని : నా తనువూ సరసాల కామధేనువు
నా వలపూ నా బులుపూ ఏల తీర్చవూ
పెదవుల్లో అమృతమే నిండివున్నది
నా కౌగిలిలో స్వర్గమే కాచుకున్నది
దుర్రుచ్చి దుర్రుచ్చి డీడీకి నువ్వొచ్చి
మనసిచ్చి నసుగిచ్చి నాకచ్చి తీర్చాలిరా। రారారా ॥మురిపాలే॥
॥పాలు కొనండి॥

పద్యం 1   రచన : వేటూరి

పాడినవారు : బి. వసంత

నిరతము "అమ్మ" నీ చరణనీరజముల్ నెరనమ్మెనేని
ఈ ధరణిని మేముచేసిన వ్రతమ్ములు పూజలు సత్యమేని
సత్ పరణిని పంచభూతములు సవ్యముగా చరియించునేని

నీ శరణముకోరి వేడితిని సత్వరమీ అనలమ్మ నార్పి
నీ కరుణను జూపి దీనులను కావవె

ఓ మహాలక్ష్మి దేవతా। – ఓ మహాలక్ష్మి దేవతా।

జలధరా జలధరా – జలజలా సాగిరా।
ఉరుముతో అందాలు – మెరుపుతో పూజల్లు కురియగా
కమలాలు విరియగా – దిగిరా దిగిరా వానదేవా।
దేవా రావా – దేవా రావా – దేవా రావా

పాట 6

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, బి. వసంత

ఆమె : నీవే నాలో పొంగే తరంగానివి
నీవేలే నన్నేలే వసంతానివి ॥నీవే॥

అతడు చల్లని వలపుల మల్లెలలో – అల్లరి తలపుల జల్లులలో
తొలకరి సొగసుల తోటలలో
తుంటరి తుమ్మెద పాటలలో ॥నీవే॥

ఆమె : తాకింది కోడెగాలి। తనువెల్ల రాసకేళి
అది నీ మహిమేనా। అభినవ వనమాలీ ॥తాకి॥

అతడు : నవ్వుల మంత్రంవేసే। నామది వేణువుచేసే ॥నవ్వు॥
కిలకిలేవో పలికించే। సరాగానివి ॥నీవే॥

అతడు : ఊగింది లేతనడుము। – కాదంటె తీగ నడుగు।
వేసెను ఆదినాలో వెన్నెల పిడుగు ॥ఊగింది॥

ఆమె : మల్లియలా నను మలచీ – తేనియలన్నీ దోచీ ॥మల్లి॥
మరులేవేవో కవ్వించే భ్రమరానివి ॥నీవే॥

పాట 7

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్. జానకి

అమ్మ శ్రీలక్ష్మి దయలేదా। నా – ఆర్తిని వినవేమి మరియాదా ॥అమ్మ॥
పద్మపీఠిపై కొలువున్నావా – పతియెదపై నే పవళించేవా

కాపు తరిగిన పతి ఒకవైపు - చూపు తొలగిన సుత ఒకవైపు
పడమట సూర్యుడు వాలిన నిమిషం
నిలువదు తల్లీ నా మాంగల్యం ||అమ్మా||

సేవించెదనన్న చేతులులేవే - వినుతించెదనన్న వేనోళ్ళ లేవే ||సేవి||
పది దినములు నీ వ్రత మొనరించగ - పతితపావనీ సమయంలేదే

ఈ తొలి కుసుమం వందనం - ఈ మలి కుసుమం కీర్తనం
ఇది ధూపం - ఇది దీపం - ఇది పాద్యం - నైవేద్యం
ఈ ప్రతి కుసుమం ఆత్మ నివేదనం

ఉండి ఉండి ఈ రాతి గుడిని నీ గుండె బండయైతే
నీ బంగరు చెవులను నా ఆర్తధ్వని గింగురు మనకుంటే!
అలవైకుంఠ పురాధి వరుడు నీ ఆత్మవిభుడు లేడా!
కైలాసాచల లీలా తాండవ కరుడు హరుడు లేడా
చతుర్దశ భువన చయ వినిర్మాణ చణుడు - అజుడు లేడా

త్రిసంధ్యలే లేవా! చతుర్వేదములు లేవా
పంచభూతములు లేవా! సప్తమరుత్తులు లేవా
అష్టదిక్పతులు లేరా! ఏకాదశరుద్రులు లేరా
లేరా! లేరా! నా ఆక్రందన వినలేరా!

దైవశక్తి కరువైతే - నా తాళి నేలపాలైతే
పాతివ్రత్య మహాగ్ని జ్వాలా
పటలిలోన! ఒక చిటికిలోన! నే - భస్మమైపోనా! నీ భస్మమైపోనా!

అమ్మా! శ్రీలక్ష్మి దయామయీ!
నా ఆర్తిని విన్నావా మాంపాహి! మాంపాహి!

—: న టీ న టు లు :—

నరసింహరాజు, త్యాగరాజు (గెస్టు) మిక్కిలినేని, ముక్కామల

చంద్రకళ, జయమాలిని, ధనలక్ష్మి, పండరీబాయి, రాజేశ్వరి

నాగరాజు, సారథి, బాలక్రిష్ణ, కల్పనారాయ్, కాకినాడ మంజుల

బాలనటులు : బేబి రోహిణి — బేబి తులసి

— సాంకేతిక వర్గం —

మాటలు	శ్రీ భారవి
కెమెరా	H. S. వేణు, W. I. C. A.
సంగీతం	సత్యం
పాటలు	డా॥ సి. నారాయణరెడ్డి, వీటూరి
నేపథ్య గానం	ఎస్. పి. బాలసుబ్రమణ్యం, పి. సుశీల, ఎస్. జానకి బి. వసంత, బెంగుళూరు లత
కూర్పు	ఎ. మోహన్
నృత్యం	తార
కళ	పింజల వెంకటేశ్వరరావు
మేకప్	కె. కృష్ణ, సింగ్
దుస్తులు	కామేశ్వరరావు
శిరోజాలంకరణ	కన్నన్, జోసిఫిన్
అసోసియేట్ డైరెక్టర్	ఈడుపుగంటి వెంకటేశ్వరరావు
అసిస్టెంట్ డైరెక్టర్స్	జి. సత్యనారాయణ, విక్రమ్
ప్రొడక్షన్ మేనేజరు	కె. పట్టాభిరామారావు
స్టిల్స్	శశిధర్
సాంగ్స్ రికార్డింగ్	స్వామినాథన్ (విజయ), రామనాథన్ (ప్రసాద్)
రీ-రికార్డింగ్	స్వామినాథన్ (విజయ గార్డెన్స్)
ప్రెస్ పబ్లిసిటి	విజయా పబ్లిసిటీస్
ప్రెస్ రిలేషన్స్	శ్రీకృష్ణ
పబ్లిసిటీ డిజైన్స్	వెంకటేశ్వర్
స్టూడియోస్	ప్రసాద్, కర్పగం, శారద
లేబరేటరీ	ప్రసాద్ ఫిలిం లేబరేటరీ



ఆనందలక్ష్మీ ఆర్ట్ మూవీస్ వారి
లక్ష్మీపూజ
రంగుల చిత్రం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కొమ్మినేని
నిర్మాత: పింజల ఆనందరావు